క్లుప్తంగా

ఉపకార వేతనాలకు విద్యార్థుల ఎంపిక

జే.పంగులూరు: విద్యోన్నతి ఫౌండేషన్ ద్వారా స్కాలర్ షిప్‌ల కోసం పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలో 15 మందిని ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఫిబ్రవరి 5వ తేదీన పంగులూరు, అద్దంకి, ఇంకొల్లు మండలాల్లో పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. వీరిలో ప్రతిభ కనబరిచిన మండలానికి ఐదుగురు చొప్పున ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.

వేసవిలో జాగ్రత్తలు అవసరం



జాగ్రత్తలు వివరిస్తున్న వైద్యులు

జే.పంగులూరు: వేసవిలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యులు మల్లికార్జునరావు, శివచెన్నయ్య అన్నారు. మండల పరిధిలోని చందలూరు, టీ కొప్పెరపాడు గ్రామాల్లో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఆధ్వర్యంలో వేసవి జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వేసవి కాలంలో తీసువాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ లక్షణాలు, వాటి నివారణ చర్యలను గురించి తెలిపారు. కార్యక్రమంలో ఏయన్ఎం జానకి, లలిత పాల్గొన్నారు.

చిన్నారులకు వైద్యపరీక్షలు



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి చరణ్

చినగంజాం: మున్నంవారిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా పలువురు చిన్నారులకు చినగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాయిశ్రీ చరణ్ మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. చిన్నారుల్లో జలుబు, దగ్గు, జ్వరం వంటి లక్షణాలను పరీక్షించడంతో పాటు చర్మ, కంటి సంబంధిత వ్యాధులు గురించి ఆయన పరీక్షలు జరిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లమోపు పద్మావతి, ఉపసర్పంచ్ బేతాళ మునిరత్నం, ఎన్ జయసింహారెడ్డి, మురళి, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

గర్భిణులకు కాల్షియం ముఖ్యం



మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

చీరాల టౌన్: గర్భిణులు వైద్యులు సూచనలు పాటించి కాల్షియం ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వలన ప్రసవాల్లో ఇబ్బందులు ఉండవని ప్రముఖ వైద్యుడు, రోటరీక్లబ్ అధ్యక్షుడు ఇస్తర్ల బాబూరావు సూచించారు. మంగళవారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభయాన్‌లో భాగంగా వైకుంఠపురంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ శంకరరెడ్డి, హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.

శింగరకొండ దర్శిని



అలంకరణలో ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్టు

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం. ఉత్తరాయణం చైత్ర మాసం మూల నక్షత్రం షష్టి తిథి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర మంగళవారం తెలిపారు. ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

పొగాకు అమ్మకాలు

ఒంగోలు రూరల్: రూరల్ లోని వేలం కేంద్రం -2లో పొగాకు 756 బేళ్ల కొనుగోళ్ళు జరిగాయి. వేలం కేంద్రానికి మంగళవారం 815 బేళ్ళు రాగా.. 16 నోబిడ్ బేళ్లు అయ్యాయి. గరిష్ట ధర రూ.200, కనిష్ట ధర రూ.167, సరాసరి ధర రూ.190.14 గా నమోదైనట్లు వేలం నిర్వహణ అధికారి రామకృష్ణ తెలిపారు.

జ్యోతిరావు పూలే చిరస్మరణీయుడు



చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్



దగ్గుబాడులో జ్యోతిరావు పూలే జయంతిలో మాట్లాడుతున్న వక్తలు



బల్లికురవలో పూలేకు నివాళులర్పిస్తున్న మండల కన్వీనర్, అధికారులు

- బీసీల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే
- నివాళులర్పించిన నాయకులు, అధికారులు, ప్రజా సంఘాలు

అద్దంకి/అద్దంకి రూరల్/మేదరమెట్ల/జే.పంగులూరు/బల్లికురవ: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే చిరస్మరణీయుడని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. స్థానిక ఆర్ అండ్‌బీ బంగ్లాలో మంగళవారం నిర్వహించిన పూలే జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ పూలే గొప్ప మానవతావాది అన్నారు. సంఘంలోని అసమానతలను తొలగించేందుకు ఎంతో కృషిచేశాడని ఆయన కొనియాడారు. ఆయన భార్య చేత మహిళలకు విద్యను నేర్పించడానికి శ్రీకారం చుట్టిన మహనీయుడన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకుడు కాకాని రాధాకృష్ణమూర్తి, మండల కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మంగళవారం బంగ్లా రోడ్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. దీనిలో భాగంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో జ్యోతి చంద్రమౌళి, మున్సిపల్ కమిషనర్ టీ రవికుమార్, తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, ఐక్య వేదిక సభ్యులు పాల్గొన్నారు.

- సంతమాగులూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూలే జయంతిని హెచ్ఎం ప్రసాదరావు నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీపీ ఏ యల్లమంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గురు యాదవ్, ఎంఈవో కోటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.
- కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల యూటీఎఫ్ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పూలే చిత్రపటానికి పూమలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రజా నాట్య మండలి సభ్యులు దశరథ, దార్ల కోటేశ్వరరావు, అల్లడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.
- జ్యోతిరావ్ పూలే ఆశయ సాధనకు నేటి యువత కృషి చెయ్యాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్, బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య అన్నారు. మంగళవారం బల్లికురవలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, ఈవోఆర్డీ జీ. సీతామహాలక్ష్మి పీ ఆర్ ఏఈ జీ. హనుమంతరావు, స్థానిక నేతలు షేక్ శ్రీనువలి, దివ్వా రామాంజనేయులు, బండి గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



అద్దంకిలో నివాళులర్పిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు



మార్టూరులో పూలే చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మహనీయుల ఆశయాలు పుణికిపుచ్చుకోవాలి..

చీరాల టౌన్/వేటపాలెం: మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. మహాత్మా జ్యోతీరావు పూలే జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లోని పూలే విగ్రహానికి పలు బీసీ, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఇన్‌చార్జి వెంకటేష్ మాట్లాడుతూ పీడిత వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన సేవలు అజరామరమన్నారు. బీసీల అభ్యున్నతికి హక్కుల సాధనకు జ్యోతీరావు పూలే ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో మాజీమంత్రి పాలేటి రామారావు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, డీఈ ఐసయ్య, వైస్‌చైర్మన్ జైసన్‌బాబు, నాయకులు కేశవులు, బి.మురళీ, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. వేటపాలెం రైల్వే స్టేషన్ ముందు పూలే గురుకుల పాఠశాల్లో జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బీ రజనీకుమారి మాట్లాడుతూ పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

చీరాల రూరల్: మహాత్మా జ్యోతిరావ్ పూలే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి అన్నారు. గడియార స్తంభం సెంటర్లోని పూలే విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు కలసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దామర్ల శ్రీకృష్ణ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు షేక్ హుమయూన్ కబీర్, అక్కల శ్రీనివాస రెడ్డి, దేవరపల్లి కుమార్ బాబు, సంగుల జాన్ చిరంజీవి, గుద్దంటి సుధాకర్, షేక్ సుభాని, బొంతగర్ల చంద్ర, దేవరపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే..

పర్చూరు/మార్టూరు/చినగంజాం/యద్దనపూడి/కారంచేడు: అణగారిన వర్గాల ప్రజల ఆశాజ్యోతిగా మహాత్మా జ్యోతిరావ్ పూలే చరిత్రలో నిలిచిపోతారని బాపట్ల బీసీ సంఘం అధ్యక్షుడు కే వీరంజి పేర్కొన్నారు. ఆయన మండలంలోని దగ్గుబాడు మొయిన్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పూలే జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేటి ఆధునిక భారతావనిలో సామాజిక న్యాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీంద్రనాథ్ ఠాగూర్, పంచాయతీ కార్యదర్శి కే జోత్స్న, హెచ్ఎం భవనం శ్రీనివాస రెడ్డి, సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

- రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో రోటరీక్లబ్ కార్యదర్శి చిన్ని మురళీకృష్ణ కార్యాలయంలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు, సభ్యులు జ్యోతిరావుపూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చిన్ని మురళీ కృష్ణ, జ్యోతి చంద్రమౌళి యూ. దేవపాలన, జాగర్లమూడి శివకుమారి, ఊటుకూరి రామకోటేశ్వరరావు, రోటరీ సభ్యులు పాల్గొన్నారు. స్థానిక బ్రహ్మంగారి దేవస్థానంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ బీసీ అధ్యక్షుడు షేక్ అహ్మద్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వినుకొండ సుబ్బారావు, గౌరవాధ్యక్షుడు ఉంగరాల శ్రీను, మారుతి తదితరులు పాల్గొన్నారు.

పూలే-అంబేడ్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ భవన్‌లో కమిటీ అధ్యక్షుడు అంకం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో జోసఫ్, పూర్ణ, బన్నూ, అంజనేయులు, శ్రీను. గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో..



వేటపాలెం: పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మేదరమెట్లలో నినాదాలు చేస్తున్న వక్తలు

- మార్టూరులో స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ పావులూరి జానకి రామారావు, సచివాలయ, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి, జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శి గడ్డం మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

అందరి నోటా 'జగనన్నే మా భవిష్యత్'



లబ్ధిదారులకు కరపత్రం ఇస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



చినగంజాంలో ప్రచారం నిర్వహిస్తున్న గృహసారథులు, నాయకులు



స్వర్ణలో మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో ఎంపీపీ వాసుబాబు



వీరన్నపాలెంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

- ఉత్సాహంగా మా నమ్మకం నువ్వే జగన్

అద్దంకి/మేదరమెట్ల/అద్దంకి రూరల్: ప్రజలందరి నోటా మా భవిష్యత్తు జగనన్నే మాటే వినిపిస్తోందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం పట్టణంలోని 11వ వార్డులో గడప గడపకు పర్యటించారు. ఆయా గృహాల వారి అనుమతితో స్టిక్కర్లు అంటించారు. గత పరిపాలన, నేటి పరిపాలనలో ఏ పరిపాలన బాగుందని అడిగారు. వారందరూ మా నమ్మకం జగనన్నే అని ముక్తకంఠంతో పలికారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏనాడూ చేయని విధంగా ప్రజల నోటి నుంచి వచ్చిన మా నమ్మకం నీవే జగన్ అనే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహిస్తున్న సీఎంగా పేరు పొందారన్నారు. ప్రతిపక్షాలు గోల చేసినా ప్రజల్లో జగన్‌పై విశ్వాసం ఉందని కార్యక్రమం ద్వారా తేటతెల్లం అవుతోందన్నారు. 2024లో కాబోయో సీఎం జగన్ అని చెప్పారు. కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్లు, వైస్‌చైర్మన్లు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరు తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు జగనన్న పాలనలో సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అద్దంకి మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

- అద్దంకి పట్టణంలో క్లస్టర్ కన్వీనర్ కిషోర్, కాకాని రాధకృష్ణమూర్తి ఆధ్వర్యంలో నాలుగవ వార్డులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పూర్ణ, సాయి, వడ్లపల్లి ఆంజనేయులు, శివానందరెడ్డి పాల్గొన్నారు.
- కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల, పమిడిపాడు, కుర్రవానిపాలెం గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం జరిగింది. కుర్రవానిపాలెం సర్పంచ్ నాదెండ్ల దశరథరామయ్య, సాదినేని మస్తాన్ రావు, కన్వీనర్ మన్నె వేణు స్థానిక నాయకులు కలసి ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందజేస్తున్న పథకాల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు.
- **మళ్లీ జగనన్నే సీఎం కావాలి..**

పర్చూరు/కారంచేడు/చినగంజాం: నేరుగా మా బ్యాంకు అకౌంట్లలోకి సంక్షేమ పథకాల డబ్బును అందిస్తున్న జగనన్నే మళ్లీ సీఎం కావాలని ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆదేశాల మేరకు వీరన్నపాలెం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జెట్టి చంద్రం, నందిగల బెనర్జీ, సచివాలయ కన్వీనర్లు బి.సుబ్బారావు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

- గ్రామాల్లోని ప్రతి ఇంటికీ జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు తలుపు తట్టి మరీ ఇంటికి చేరుతున్నాయని కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు అన్నారు. మండలంలోని స్వర్ణ గ్రామంలో నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోటాని మధుసూదనరావు, ఎంపీటీసీ సభ్యుడు కట్టా బాబు, రామాంజనేయులు నాయకులు పాల్గొన్నారు.
- చినగంజాం ఎంపీటీసీ సభ్యురాలు నల్లమోపు పద్మప్రియ ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ నగర్ ఎస్సీ సెల్ కన్వీనర్ పొదర్తి ప్రకాష్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ల ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నల్లమోపు సుబ్బారెడ్డి, పీ రామయ్య, సైదా, ప్రసన్న, ఆరిఫ్, వలంటీర్ అనూష, సుభాని, అంకయ్య, నితిన్ సంతోష్, రాజు పాల్గొన్నారు.



కుర్రవానిపాలెంలో పాల్గొన్న స్థానిక నేతలు



ఇంకొల్లులో స్టిక్కర్లు అంటిస్తున్న నాయకులు

- మండలంలోని ఇంకొల్లు మండలంలోని అంబేడ్కర్ నగర్, స్టాలిన్ పేట, పావులూరు, ఇడుపుల పాడు, సుబ్బారెడ్డి పాలెం, భీమవరం తదితర గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ బందారు ప్రభాకరరావు, బండ్ల వెంకట సుబ్బారావు, జేసీఎస్ కన్వీనర్ కృష్ణుడు, కట్టా రవితేజ, ధనుంజయ రాజు, కో ఆప్షన్ సభ్యుడు సుభాని, భీమవరం సర్పంచ్ చెన్నుపాటి స్వామి, ఇడుపులపాడు సర్పంచ్ జఖరయ్య, దుద్దుకూరు చిగురుపాటి శ్రీనివాసరావు, ఆదియ్య, బండి సాంబయ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల



భారీగా హాజరైన జనం

చీరాల: స్థానిక పేరాల హరిప్రసాద్‌నగర్‌లో వేంచేసి ఉన్న పోలేరమ్మ అమ్మవారి 48వ వార్షికోత్సవ తిరునాళ్ల మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధికెక్కిన పేరాల పోలేరమ్మకు భక్తులు విశేషంగా పూజలు నిర్వహించారు. తిరునాళ్ల సందర్భంగా ఉదయం నుంచి భక్తులు అమ్మవారి ఆలయానికి వచ్చి విశేష పూజలను నిర్వహించారు. మహిళా భక్తులు జల బిందెలను ఎత్తుకొని డప్పువాయిద్యాలతో ఆలయ ప్రాంగణానికి చేరి తమ మొక్కులను తీర్చుకున్నారు. సాయంత్రం శిడి పెళ్లి కొడుకును కనక తప్పెట్లు, యువకుల నృత్యాలతో ఊరేగింపుగా అమ్మవారి గుడికి వచ్చి భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం గుడి వద్ద ఉన్న శిడిమానుపై భాగంలో ఒక పెట్టెలో మేకపోతును ఉంచి గుడి చుట్టూ మూడు ప్రదక్షణలు చేసి ఆ మేకపోతును భక్తులు జీడి కాయలతో కొట్టి తమ విశ్వాసాన్ని చాటుకున్నారు. తిరునాళ్ల సందర్భంగా ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్, పార్టీ నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు. తిరునాళ్ళలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ పి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ అమ్మవారు



శిడిమానును ఉత్సాహంగా లాగుతున్న భక్తులు

అక్రమ విద్యుత్ వాడకం నేరం



వినియోగదారులతో మాట్లాడుతున్న అధికారులు

జే.పంగులూరు: అక్రమ విద్యుత్ వాడకం నేరమని, విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఈఈ ఈఈ టీ హైమావతి అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం అద్దంకి డివిజన్ ఈఈ ఎస్ మస్తాన్‌రావు, ఆమె ఆధ్వర్యంలో అక్రమ విద్యుత్‌పై తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో అక్రమంగా విద్యుత్ వాడుతున్న ఎనిమిది మందిపై, అదనపు లోడు వాడుతున్న 83 మందిపై కేసులు నమోదు చేసి వారి వద్ద నుంచి రూ. 2.56 లక్షలు జరిమానా విధించారు. దాడులలో అద్దంకి, మార్టురు ఈఈలు సత్యనారాయణ, గురవయ్య అద్దంకి డివిజన్ పరిధిలోని ఏఈలు, ఏఈలు ఇతర సిబ్బంది 31 బ్యాంచ్‌లు పాల్గొన్నారు. అనంతరం కేసులు నమోదు చేసిన బాధితులకు అవగాహన కల్పించారు.

జగనన్న గోరుముద్దతో పౌష్టికాహారం



భోజనం చేస్తున్న ఎంపీపీ, ఎంఈవో

అద్దంకి: విద్యార్థులకు జగనన్న గోరుముద్దలో భాగంగా అందించే భోజనం రుచిగా అందించాలని ఎంపీపీ ఎనుబొర్ల యల్లమంద అన్నారు. ఆయన మంగళవారం సంతమాగులూరు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. స్వయంగా తిని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రసాదరావు, ఎంఈవో కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికుల వివరాలు నమోదు చేయాలని వినతి



డీటీకి వినతి పత్రం అందజేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

బల్లికురవ: బతుకు దెరువుకు రాష్ట్రాలు దాటి వలస వచ్చి గ్రానైట్ క్వారీలు పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికుల వివరాలు నమోదు చెయ్యాలని డిప్యూటి తహసీల్దార్ రవికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. మండలంలో క్వారీలు పరిశ్రమల్లో 1500 పై చిలుకు కార్మికులు పని చేస్తున్నారని, వీరందరి వివరాలు ఆయా గ్రామ సచివాలయాల్లో నమోదు చేయించాలన్నారు. మూడు నెలల కొకసారి విధులు బాధ్యతలపై ఓకేషనల్ శిక్షణ ఇప్పించి ప్రమాదాలకు చెక్ పెట్టాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ప్రజాసంఘాల నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు బండి గంగా ప్రసాద్ ప్రతి పాటి నాగయ్యమాదిగ, తదితరులు ఉన్నారు.

సంతమాగులూరు, మేదరమెట్ల ఎస్సైల బదిలీలు

అద్దంకి రూరల్: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మేదరమెట్లలో ఎస్సైగా పనిచేస్తున్న ఎంవీ శివకుమార్ సంతమాగులూరు ఎస్సై, సంతమాగులూరు ఎస్ఐగా పనిచేస్తున్న పీ నాగశివారెడ్డి జిల్లా వీఆర్‌కు బదిలీ చేస్తూ ఎస్పీ కార్యాలయం పేర్కొంది. ఈఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని కార్యాలయం తెలిపింది.